


రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.33 (శనివారం సాయంత్రం)
సహర్ : 4.56 (ఆదివారం ఉదయం)
అహంకారంతో విర్రవీగే వారిని, తల్లిదండ్రులతో ఉత్తమంగా వ్యవహరించని వారిని, ఔదార్యంతో మెదలని వారిని అల్లాహ్ ఎంతమాత్రం ఇష్టపడడు.

ఫైనాన్స్ వేధింపులు





- జిల్లాలో గుట్టుగా వడ్డీ వ్యాపారం
- అసలుకు చక్రవడ్డి వేస్తూ పీడిస్తున్న ఫైనాన్స్ సంస్థలు
- కట్టని యెడల ఆస్తులను వేలం వేస్తామంటూ బెదిరింపులు
- సకాలంలో కట్టకుంటే ఇల్లు, జాగా పోయినట్లే..
- వడ్డీ వ్యాపారుల నిలువు దోపిడీ
- ఆర్థికంగా నష్టపోతున్న సామాన్యులు
- వేధింపులు తాళలేక అనారోగ్యంతో కొందరు.. మరికొందరు ఆత్మహత్యలు
- గతంలో పోలీసులు కొరడా ఝులిపించినా ఆగని ఫైనాన్స్ దందా

కామారెడ్డి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన విఠల్ అనే చిరువ్యాపారి ఓ ఫైనాన్స్ సంస్థ నుంచి రూ.6లక్షలు అప్పు తీసుకుని ఇల్లు కట్టాడు. నెలనెల కిస్తీలు క్రమం తప్పకుండా కడుతూవచ్చాడు. ఇటీవల కాలంలో విఠల్ వ్యాపారం సరిగ్గా సాగకపోవడంతో కిస్తీలు కట్టడంలో వాయిదా వేస్తూ వచ్చాడు. దీంతో విఠల్ తీసుకున్న అప్పుకు వడ్డీ మీద వడ్డీతో చక్రవడ్డీ వేసి రూ.9లక్షలు కట్టాలని ఫైనాన్స్ సంస్థ డిమాండ్ చేస్తు వచ్చింది. దీంతో విఠల్ తీవ్ర మనస్థాపానికి గురవుతూ అనారోగ్యం పాలయ్యాడు. వారం రోజుల కిందట గుండెపోటుతో మృతి చెందాడు. ఫైనాన్స్ వేధింపులు తాళలేకే విఠల్ గుండెపోటుతో మృతి చెందాడని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. విఠల్ మృతి చెందాడని కనికరం లేకుండా ఫైనాన్స్ వ్యాపారులు ఇంటికి వెళ్లి ఇల్లు వేలం వేస్తామంటూ కుటుంబీకులను వేధిస్తున్నారు.

కామారెడ్డి పట్టణ శివారులోని దేవునిపల్లిలో నివాసం ఉండే సంజీవ్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తు ఇంటి నిర్మాణం కోసం, అవసరాల కోసం ఓ ప్రైవేట్ సంస్థ వద్ద రూ.2లక్షల వరకు అప్పు తీసుకున్నాడు. చాలీచాలని జీతంతో కుటుంబ అవసరాలకే సరిపోతుండగా ఫైనాన్స్ ఇన్‌స్టాల్‌మెంట్‌లు సకాలంలో కట్టలేకపోయాడు. దీంతో ఫైనాన్స్ వ్యాపారులు అసలుతో పాటు వడ్డీ కలుపుకొని రూ.5లక్షల వరకు చెల్లించాలని యువకుడిని వేధిస్తూ వచ్చారు. దీంతో సదరు యువకుడు వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా జిల్లాలో ఫైనాన్స్ వ్యాపారుల వేధింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. గత ఏడాది కిందట ఫైనాన్స్ వేధింపులపై పోలీసుశాఖ ఉక్కుపాదం మోపినప్పటికీ ఫైనాన్స్ వ్యాపారులు గుట్టుగా దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఫైనాన్స్ వ్యాపారులకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత పోలీసుశాఖపై ఎంతైన ఉంది

గుట్టుగా ఫైనాన్స్ వ్యాపారం

జిల్లాలో ఫైనాన్స్ వ్యాపారం గుట్టుగా సాగుతోంది. సామాన్యుల అవసరాలను ఆసరాగా తీసుకుని వడ్డీ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. వారాంతం ఫైనాన్స్, రోజురోజు ఫైనాన్స్, నెలవారి ఫైనాన్స్ పేరిట నిలువుదోపిడీ చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా జిల్లాలో కోట్ల రూపాయల్లో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయి. లక్ష, రెండు లక్షల వరకు ఎలాంటి తనఖా లేకపోయినప్పటికీ రూ.5లక్షలు దాటితే భూమి, ఇల్లు, ఇతర ఆస్తులు తనఖా పెట్టాల్సిందే. గడువు లోగా చెల్లించకుంటే ఆ ఆస్తులను వదులుకోవాల్సిందే. అత్యవసరం కావడంతో అడిగినంత వడ్డీ చెల్లిస్తామని ఒప్పుకొని అప్పులు చేసిన సామాన్యులు మానసికంగా, ఆర్థికంగా చితికి పోతున్నారు. ముందుగానే రాసుకున్న ఒప్పందం ప్రకారం డబ్బులు గడువులోగా చెల్లించకపోవడంతో బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆస్తులను వదులుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. మరికొందరు ఫైనాన్స్ వేధింపులు తాళలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

చితికిపోతున్న సామాన్యులు

అత్యవసర రుణాల కోసం కొందరు బ్యాంకులను ఆశ్రయించే ప్రక్రియ నెలల తరబడి సాగుతోంది. ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఫీజులను వసూలు చేస్తున్న బ్యాంకు కన్సల్టెంట్‌లు ఆఖరి నిమిషంలో లోన్ రిజక్ట్ అయిందంటూ చెబుతున్నారు. దీంతో సామాన్యులు ప్రైవేట్ ఫైనాన్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. మూడు నుంచి నాలుగు రూపాయల వడ్డీని వసూలు చేస్తున్నారు. అవసరానికి డబ్బు చేతుల పడుతుండడంతో వ్యాపారుల వద్దే రుణాలు తీసుకుంటున్నారు. కానీ అనుకున్న పనులు కాకపోవడంతో వ్యాపారం సరిగా నడవకపోవడంతో డబ్బులు తిరిగి చెల్లించలేకపోతున్నారు. తిరిగి చూసేసరికి అసలు, వడ్డీ కట్టలేక రోడ్డుపాలవుతున్నారు. తనఖా పెట్టిన విలువైన ఆస్తులను పోగొట్టుకుంటున్నారు. వడ్డీకి డబ్బులు ఇచ్చేముందు వ్యాపారులు అగ్రిమెంట్‌లు చేసుకోవడం ఆస్తులు తమ పేరిట మార్టిగేజ్ చేసుకోవడంతో బాధితులు ఎవరికి చెప్పుకోలేకపోతున్నారు. పోలీసులకు చెప్పుకోలేక నలిగిపోతున్నారు.

అనుమతులు లేని ఫైనాన్స్‌లు ఎన్నో..

ఫైనాన్స్, చిటీల వ్యాపారం నిర్వహించాలంటే రిజిస్ట్రేషన్ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. చాలా మంది ఎలాంటి అనుమతులు లేకుండానే ఫైనాన్స్, చిటీల దందాను నడుపుతున్నారు. ఈ వ్యాపారంలో ఏటా రూ. లక్షలు, కోట్లలో టర్నోవర్ చేసేవారు ఉన్నారు. ఒక కామారెడ్డి పట్టణంలోనే వందలాది అనుమతులు లేని ఫైనాన్స్‌లు, చిటీలు నడిపిస్తున్నారు. డబ్బులు అవసరం ఉందని వీరి వద్దకు వెళ్లే వారికి అడ్డగోలు వడ్డీకి అప్పులు ఇస్తున్నారు. ప్రామిసరి నోట్‌ల మీద సంతకాలు తీసుకుంటున్నారు. కొందరైతే ఆస్తి పత్రాలను తనఖా పెట్టుకుని అప్పులు ఇస్తున్నారు. తప్పనిసరి పరిస్థితిలో ఇంటి పత్రాలు, ప్లాట్లు, భూముల పాస్ పుస్తకాలు తనఖా పెట్టి అప్పు తీసుకుంటున్నారు. అప్పు తీసుకున్నవారు సమయానికి తీర్చకపోతే వడ్డీ చెల్లించడంలో ఆలస్యం అయితే మిత్తికి మిత్తి వసూలు చేస్తున్నారు. దీంతో అప్పు భారం పెరిగి తిరిగి చెల్లించలేని పరిస్థితిల్లోకి వెళ్తున్నారు. దీన్ని అదనుగా తీసుకుని వడ్డీ వ్యాపారులు రుణగ్రహీతల ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నారు.

రిజిస్టర్ ఫైనాన్స్‌ల్లోనూ మోసాలు

జిల్లాలోని పలు రిజిస్టర్ ఫైనాన్స్ కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒక్కో చిట్‌ఫండ్ సంస్థ రెండు, మూడు చిట్స్‌కు అనుమతులు తీసుకుని 20, 30గ్రూపుల చిట్టీలు నడుపుతున్నారు. సంబంధిత అధికారులకు ఎంతో కొంత ముట్టజెప్పి మ్యానేజ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చిటీ తీసుకున్నవారికి సకాలంలో డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న సంస్థలు ఎన్నో ఉన్నాయి. నిర్ణీత సమయాల్లో చిట్టీ డబ్బులు ఇవ్వకుండా నెలలు, సంవత్సరాల తరబడి తిప్పుకుంటున్నారు. అదే చిట్టి తీసుకున్న సభ్యు డు ఒకటి రెండు నెలల డబ్బులు చెల్లించకుంటే మాత్రం జరిమానా విధిస్తున్నారు. షూరిటి ఇచ్చిన వ్యక్తులకు నోటీసులు పంపుతూ ఇబ్బందులు పెడుతున్నారు. ప్రముఖ చిట్స్ ఫైనాన్స్ సంస్థల్లోను తనిఖీలు చేస్తే అక్రమాలు వెలుగు చూసే అవకాశాలు ఉన్నాయి.

ఫటా..ఫట్...

గంజాయిపై నిఘా

- ఎక్సైజ్, పోలీసుశాఖల సంయుక్తంగా దాడులు
- ఇరుశాఖల ఆధ్వర్యంలో ఇటీవల 30 కేసులు నమోదు
- కల్తీ కల్లును అరికడుతున్నాం
- బెల్ట్‌షాపులను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నాం
- గుడుంబా, దేశీదారు లేకుండా చూస్తున్నాం
- 'ఆంధ్రజ్యోతి'తో ఎక్సైజ్ సూపరింటెండెంట్ హన్మంత్‌రావు



ఆంధ్రజ్యోతి: గంజాయి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: జిల్లాలో గంజాయి నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ఎక్సైజ్‌తో పాటు పోలీసుశాఖ సమన్వయంతో గంజాయి స్మగ్లింగ్, వినియోగం అడ్డాలపై నిఘా పెట్టాం. ఎక్కడి నుంచి వస్తుందో మూలాలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నాం. ఇటీవల ఎక్సైజ్, పోలీసుశాఖల సంయుక్త దాడుల్లో సుమారు 30కిపైగా కేసులు నమోదు చేశాం. ఇందులో 40 మంది గంజాయి నిర్వాహకులను అరెస్టు చేశాం. అదేవిధంగా లక్షల విలువ చేసే గంజాయి సరకును దహనం చేశాం. ఎవరైన గంజాయి వినియోగిస్తున్నట్లు గాని, సరఫరా చేస్తున్నట్లు గాని ఉంటే ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాలను వినియోగించడంతో కలిగే దుష్ప్రభావాలపై అన్ని వర్గాల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: కల్తీ కల్లును ఎలా అరికడుతున్నారు?

అధికారి: జిల్లాలో 22 కల్లు డిపోలు ఉన్నాయి. వీటి పరిధిలో కల్తీకల్లు తయారీ కాకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. కల్లులో నిషేధిత మత్తు పదార్థాలను వినియోగించకుండా డిపో నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నాం. కల్లు బట్టీలు, డిపోలపై నిఘా పెడుతున్నాం. ఇటీవల కాలంలో లైసెన్స్ లేని కల్లు తయారు చేస్తున్న వారిపై 61 కేసులు నమోదు చేశాం. 7,940 లీటర్ల కల్తీకల్లును ధ్వంసం చేశాం.

ఆంధ్రజ్యోతి: కల్లులో కలిపే మత్తు పదార్థమైన అల్ప్రాజోలం రవాణాను ఎలా నియంత్రిస్తున్నారు?

అధికారి: కొందరు కల్లు వ్యాపారులు అక్రమంగా డబ్బు సంపాదించేందుకు కృత్రిమ కల్లులో నిషేధిత మత్తుపదార్థాలను కలుపుతున్నట్లు మా శాఖకు ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రధానంగా అల్ప్రాజోలం, డైజోఫాం, క్లోరోఫాం లాంటి నిషేధిత మత్తుపదార్థాలను కల్లులో కలుపవద్దని నిబంధనలు ఉన్నాయి. కల్లు తాగిన వారికి మత్తు ఎక్కేందుకు కొందరు కల్లు వ్యాపారులు అక్రమంగా ఈ నిషేధిత మత్తు పదార్థాలను సరఫరా చేసుకుంటున్నట్లు తమ విచారణలో తేలింది. ఈ నిషేధిత మత్తుపదార్థాల రవాణాపై నిఘా పెట్టాం. దాదాపు ఈ మత్తుపదార్థాలు కల్లులో కలుపకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల కాలంలో 250 గ్రాముల అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నాం.

ఆంధ్రజ్యోతి: గుడుంబా, నాటుసారా కేసులు ఎన్ని పెట్టారు?

అధికారి: జిల్లాలో ఇటీవల కాలంలో 75 నాటుసారా గుడుంబా కేసులు పెట్టడం జరిగింది. ఇందులో 20 మందిని అరెస్ట్ చేశాం. 104 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశాం. అదేవిధంగా 4,225 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశాం.

ఆంధ్రజ్యోతి: బెల్ట్‌షాపుల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో బెల్ట్‌షాపులు నిర్వహించకుండా నిఘా పెట్టాం. అక్రమంగా ఎవరైన మద్యం విక్రయాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న 15 మందిపై కేసులు నమోదు చేశాం. 62 లిక్కర్ కేసులు, 120 బీర్‌బాటిళ్ల స్వాధీనం చేసుకున్నాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుంది?

అధికారి: జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 49 వైన్స్‌లు, 8 బార్లు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీనెల రూ.46 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. ఇందులో లిక్కర్ ద్వారా 70 శాతం, బీర్ల ద్వారా 30 శాతం ఆదాయం వస్తోంది.

- కామారెడ్డి,మార్చి 21(ఆంధ్రజ్యోతి)

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

కామారెడ్డి టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్‌అలీ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యలు రాకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఏరియాలో రోజుకు రెండు సార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పట్టణంలోని 33/11 కేవీ అండర్‌గ్రౌండ్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించి కేటాయించాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ మాట్లాడుతూ తాగునీటి అవసరాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. అవసరం మేరకు ఉన్నతాధికారులకు వివరించి నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్ కోసం అవసరమైన భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు విక్టర్, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, మిషన్‌భగీరథ, పంచాయతీరాజ్ తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సలహాలు ఇవ్వండి


కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితాపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఓటరు జాబితా, ఎన్‌రోల్‌మెంట్, మార్పులు చేర్పులు, తొలగింపులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జనవరి 1, 2024 నుంచి ఇప్పటి వరకు జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఫారం 6, 6ఏ, 7, 8లు కలిపి 58,501 ఫారాలు అందగా వాటిని పరిశీలించి పలు కారణాల వల్ల 6,310 ఫారాలు తిరస్కరించారు. 51,969 ఫారాలు ఆమోదించడం, మిగితా 222 ఫారాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఇందులో జుక్కల్ నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో 15,611, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 274 పోలింగ్ కేంద్రాల్లో 16,510, కామారెడ్డి నియోజకవర్గంలోని 266 పోలింగ్ కేంద్రాల్లో 26,304 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా ఈఆర్‌వోలు వారి పరిధిలో పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఓటరు జాబితాలపై సలహాలు, సూచనలు అందించవచ్చని తెలిపారు. పార్టీల ప్రతినిధులు వారి పార్టీ తరఫున బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ఆయా బూత్‌లలో జరిగే విషయాలు బూత్‌స్థాయి ఏజెంట్లకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్‌డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలో ప్రారంభమైన
పదో తరగతి పరీక్షలు



పరీక్షా కేంద్రం వద్ద హాల్‌టికెట్ నెంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు

కామారెడ్డి టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పదో తరగతి పరీక్షలు 64 సెంటర్లలో ప్రశాంతంగా కొనసాగాయి. మొదటి రోజు తెలుగు సబ్జెక్ట్ కొనసాగగా మొత్తం 12,579 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 12,552 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో రాజు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డు లను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



దోమకొండ పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి

- ఎస్పీ రాజేష్ చంద్ర

దోమకొండ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పోలీసు స్టేషన్‌లో నేరాలు, కేసులు, పెట్రోలింగ్‌కు సంబంధించి రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శుక్రవారం దోమకొండ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి మెయింటనెన్స్‌కి సంబంధించి చర్యలు తీసుకోవాలని ఎస్సై స్రవంతిని ఆదేశించారు. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించడం, నిబంధనలు అతిక్రమించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు దోమకొండలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోని పదవ తగరతి పరీక్ష సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో భిక్కనూర్ సీఐ సంపత్ కుమార్ పాల్గొన్నారు.



పిడుగుపాటుకు మృతి చెందిన గేదె, మేకలు

లింగంపేటలో పిడుగు పాటుకు
రెండు గేదెలు, మూడు మేకల మృతి

లింగంపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగంపల్లి, పోతాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం పిడుగులు పడి రెండు గేదెలు, మూడు మేకలు మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మేతకు వెళ్లిన మూగజీవాలు లింగంపల్లి చెరువు సమీపంలో మేత మేస్తుండగా అకాల వర్షంతో పాటు పిడుగుపడి లింగంపల్లికి చెందిన సాకలి సాయిలు, గాలెం నారాయణలకు చెందిన గేదెలు మృతి చెందాయి. పోతాయిపల్లికి చెందిన ఎర్రం రాజయ్యకు చెందిన మూడు మేకలు పిడుగుపాటుకు మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మండలంలోని మెంగారం, బోనాల్, బానాపూర్, బాయంపల్లి, శెట్పల్లి గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వరి పంటకు వర్షం కొంత ఊరట కలిగించిందని రైతులు అంటున్నారు.

దోమకొండలో రోడ్లపై విరిగిన చెట్లు

దోమకొండ: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చెట్లు రోడ్లపై విరిగి పడ్డాయి. ఆయా గ్రామ పంచాయతీల్లో సిబ్బంది రోడ్లపై పడిన వాటిని తొలగించారు. అరగంట పాటు వర్షం కురియడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. యాసంగి పంటలకు డోకా లేదని రైతులు ధీమా వ్యక్తం చేశారు.



రోడ్లపై పడ్డ చెట్లు, రేకులు

'మున్సిపల్ వాహనాల్లో చెత్తను వేయాలి'

ఆర్మూర్‌టౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలో ప్రజలు ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ వాహనంలో చెత్తను వేయాలని మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ తెలిపారు. శుక్రవారం 23వ వార్డులో మహిళలకు తడిపొడి, హానికరమైన చెత్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ పూర్ణ మౌళి, ఆర్‌పీ వసంత, మున్సిపల్ సిబ్బంది రవి, ప్రశాంత్, తది తరులు పాల్గొన్నారు.

క్షత్రీయ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఖాందేశ్ సంగీత

ఆర్మూర్‌రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): క్షత్రీయ సమాజ్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఆర్మూర్ పట్టణానికి చెందిన న్యాయవాది, మాజీకౌన్సిలర్ ఖాందేశ్ సంగీత ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్ర నాయకుల సమక్షంలో తెలంగాణ క్షత్రీయ భారతీయ సమాజ్ మహిళా మండలి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.

'సిద్దులగుట్టపై పిరమిడ్ వద్ద నీటి సౌకర్యం కల్పించాలి'

ఆర్మూర్‌రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రసిద్ధ సిద్దులగుట్టపై పిరమిడ్ కేంద్రం వద్ద భక్తుల సౌకర్యార్థం నీటిసౌకర్యం కల్పించాలని పలువురు కోరారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డికి శుక్రవారం పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సాయికృష్ణరెడ్డి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సాయినాథ్ యాదవ్, సుదర్శన్, ప్రశాంత్‌రెడ్డి, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

నిజామాబాద్ సీపీని కలిసిన అన్వేష్‌రెడ్డి



సీపీ సాయిచైతన్యకు పూలమొక్కను అందజేస్తున్న అన్వేష్‌రెడ్డి

వేల్పూర్, మార్చి21(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ సీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సాయిచైతన్యను శుక్రవారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్యకు పూలమొక్కను అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

'కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయండి'

వేల్పూర్, మార్చి21(ఆంధ్రజ్యోతి): బాల్కొండ నియోజకవర్గ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు త్వరగా పంపిణీ చేయాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆర్డీవోకు లేఖ ద్వారా కోరారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కారణంగా బాల్కొండ నియోజకవర్గంలో ఈ దఫా కొత్తగా మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయా గ్రామాలకు పంపించి గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

'గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలి'

తాడ్వాయి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి మురళి అన్నారు. ఈయన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని పనులను వందశాతం వసూలు చేయాలని ఆదేశించారు ఇందులో మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, ఆయా గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

శ్రీ కాలభైరవ శివాలయంలో హుండీల లెక్కింపు

రామారెడ్డి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం తొమ్మిది హుండీల లెక్కింపు నిర్వహించారు. ఆలయ పురోహితులు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్ఛరణలతో కామారెడ్డి-నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు నేతృత్వంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. రామారెడ్డి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మానవ అక్రమరవాణాపై అవగాహన

రాజంపేట,మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం మానవఅక్రమరవాణా, సైబర్ నేరాలపై గ్రామసంఘం అధ్యక్షులకు, వీఓఏలకు అవగాహన కల్పించినట్లు ఏపీఎం సాయిలు తెలిపారు. కార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్, సాయిలు, భాగయ్యరమేష్, స్వామి పాల్గొన్నారు.

మురికినీరు వెళ్లేందుకు సీసీ డ్రైనేజీ నిర్మించాలని వినతి

ముప్కాల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో 44వ నేషనల్ హైవే పక్క నుంచి వచ్చే మురికినీరు వెళ్లేందుకు సీసీ డ్రైనేజీ నిర్మించాలని నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్‌కు ముప్కాల్ వీడీసీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మురికి నీరు రాకుండా శాశ్వత పరి ష్కారం కోసం సీసీ డ్రైనేజీ నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

25న ఆర్మూర్ తైబజార్ వేలం

ఆర్మూర్‌టౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఈనెల 25న ఉదయం 11 గంటలకు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రెండు డీడీలు సమర్పించాలని, రూ.5లక్షల డిపాజిట్‌కు సంబంధించింది, రూ.5వేల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డీడీని 24న తేదీన సాయంత్రం 5గంటల లోపు మున్సిపల్ కార్యాలయంలో అందించాలన్నారు.

24న ముప్కాల్ తైబజార్ వేలం

ముప్కాల్ : ముప్కాల్ గ్రామపంచాయతీ తైబజార్ ఈనెల 24న వేలం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. తైబజార్ వేలంతో పాటు గ్రామపంచాయతీ మడిగెలకు కూడా వేలం నిర్వహించనున్నారు. ఈ వేలంలో పాల్గొనే వారు సోమవారం ఉదయం 11 గంటలకు హాజరుకావాలన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు

ఆర్మూర్‌టౌన్, మార్చి21 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలోని ఆరు చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ రాజు ఏర్పాటు చేశారు. వేసవి కాలం దృష్ట్యా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌సీనియర్ అకౌంటెంట్ రాందాస్ పాల్గొన్నారు.

భీమ్‌గల్ : పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో స్వర్ణకార సంఘం, కిరాణ మర్చంట్ అసోసియేషన్ సహకారంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్, ఏఈ శ్రీకుమార్, ఆర్ఐ రాజేశ్వర్, స్వర్ణకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు ప్రారంభం



ఆర్మూర్ మోడల్‌స్కూల్‌లో పరీక్ష కేంద్రానికి తరలివచ్చిన విద్యార్థులు



మోకన్‌పల్లిలో తనిఖీ చేస్తున్న డీఈవో



బోధన్‌లో దివ్యాంగ విద్యార్థిని ఎత్తుకెళుతున్న తండ్రి

పెర్కిట్ : పదోతరగతి పరీక్షలు మొదటి రోజు శుక్రవారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో పట్టణ, మండలంలోని వివిధ పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 13 పరీక్ష కేంద్రాలలో 1,725 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

ముప్కాల్ : బాల్కొండలో మూడుపరీక్ష కేంద్రాలు 514 మంది విద్యార్థులు, ముప్కాల్‌లో రెండు పరీక్ష కేంద్రాలలో 184 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. బాల్కొండ పరీక్ష కేంద్రంలో ఎంఈవో బట్టురాజేశ్వర్, తహ సీల్దార్ శ్రీధర్‌లు పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మొద టి పదిపరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు వారు తెలిపారు.

నవీపేట : మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా బాలికల పాఠశాలను శుక్రవారం డీఈవో అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూప్రకారం భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో నక్కి అశోక్, పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత ఉన్నారు. అంతకు ముందు నవీపేట మోడల్ పాఠశాలలోని ఏ సెంటర్, బీ సెంటర్‌తో పాటు జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పదోతరగతి వార్షిక పరీక్షలను ఆయన పరిశీలించారు.

బోధన్‌రూరల్ : బోధన్, సాలూర మండలంలో 13 పదోతరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య తెలిపారు. బోధన్ మండలంలో 3,168 విద్యార్థులకు గాను 3,162 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఆరుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య తెలిపారు. కాగా ఓ పరీక్ష కేంద్రంలో దివ్యాంగుడైన విద్యార్థికి మొదటి అంతస్తులో పరీక్ష రాయాల్సి ఉండగా పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి వీల్‌చైర్ లేకపోవడంతో విద్యార్థి తండ్రి తన భుజస్కందాలపై ఎత్తుకుని కొడుకును రెండోఅంతస్తులో ఉన్న పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లాడు. పరీక్ష అనంతరం విద్యార్థిని కిందికి తీసుకు వచ్చాడు. వికలాంగ విద్యార్థుల కోసం సరైన సౌకర్యాలు, వసతులు కల్పించడం లేదంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

కమ్మర్‌పల్లి : మండలంలో 8 ప్రభుత్వ, 1 కస్తూర్బా, 5 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 446 మంది, భీమ్‌గల్ మండలం మెండోర పాఠశాలకు చెందిన 55 మంది విద్యార్థులు శుక్రవారం కమ్మర్‌పల్లి, హసాకొత్తూర్, చౌట్‌పల్లి, కోనాసముందర్ సెంటర్లుగా తొలిరోజు పరీక్షలు రాసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎన్ ఆద్రయ్య తెలిపారు.

కోటగిరి : కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏ, బీ రెండు పరీక్ష కేంద్రాలలో శుక్రవారం 322 మంది విద్యార్థులకు గాను 322మంది విద్యార్థులకు హజరయ్యారు. పొతంగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో 181మందికి ఒకరు గైర్హాజరయ్యారు. రుద్రూరులో 148మందికి 148మంది హాజరయ్యారు.

వేల్పూర్: పరీక్ష కేంద్రాలలో 507మంది విద్యార్థులు మొదటి రోజు తెలుగు పరీక్షను రాశా రు. వేల్పూర్, పచ్చలనడ్కుడ పరీక్ష కేంద్రాలల ఫ్లాయింగ్‌స్క్వాడ్ శ్రీనివాస్ తనిఖీ చేశారు.

ఎడపల్లి : మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 384 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి శివలింగ గాలప్ప తెలిపారు.

రెంజల్: మండలంలో 446 మంది పదవ తరగతి విద్యార్థులు ఉండగా పరీక్షకు 443మంది హాజరయ్యారని ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి రోజు తెలుగు పేపర్‌కు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అన్నారు.

జక్రాన్‌పల్లి : జక్రాన్‌పల్లి, పడకల్, అర్గుల్, తొర్లికొండ గ్రామాలలోని పరీక్ష కేంద్రాలలో 478 మంది విద్యార్థులు పరీక్షలు రాయల్సి ఉండగా 477 మంది మంది పరీక్షలు రాశారని, ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు.

భీమ్‌గల్ : నాలుగు పరీక్ష కేంద్రాలలో 671 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్టు ఎంఈవో స్వామి తెలిపారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న సీపీ

సైబర్‌నేరాలపై అవగాహన అవసరం

● సీపీ సాయి చైతన్య

ఎడపల్లి, మార్చి21(ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రజలు సైబర్ మోసగాళ్ల బారిన పడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, సైబర్‌నేరాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా పోలీస్‌కమిషనర్ సాయిచైతన్య అన్నారు. శుక్రవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును, కంప్యూటర్ సిబ్బంది పని తీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని ఎస్సైని అడిగి తెలుసుకుని పరిశీలించారు. స్టేషన్‌లో ఉన్న వాహనాల పార్కింగ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌ల వల్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఎవరయినా గంజాయికి బానిస అయితే వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్టమైన గట్టి నిఘాను ఏర్పాటు చేశామన్నారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు. ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



భర్త ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న భార్య భాగ్య

భర్త ఇంటి ఎదుట ఆందోళన

● వదిలేసి వెళ్లిన భర్త ● ప్రేమ వివాహం చేసుకున్న జంట

లింగంపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోమట్‌పల్లి గ్రామానికి చెందని వేర్వేరు కులాలకు చెందిన ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భార్య గర్భిణిగా ఉండగా మాత్రలు వేసి, అబార్షన్ చేయించి, తప్పించుకోవడంతో భార్య భాగ్య భర్త ఇంటి ఎదుట అందోళనకు దిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. లింగంపేట మండలంలోని కేసాయిపేట గ్రామానికి చెందిన నెల్లూరి భాగ్య, కోమట్‌పల్లి గ్రామానికి చెందిన చీటూరి రాకేష్‌లు 2023 డిసెంబర్ 8న యాదగిరి గుట్టలో ప్రేమ వివాహం చేసుకున్నారు. తరువాత పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించగా అప్పటికే భాగ్య ఆరునెలల గర్భంతో ఉన్నట్లు తెలిపారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆ సమయంలో భాగ్యకు నడుము నొప్పి రాగా భర్త ఇచ్చిన ట్యాబ్‌లెట్స్ వేసుకోంది. గతనెల 21న తీవ్ర కడుపు నొప్పి రాగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షలు నిర్వహించి కడుపులో పాప మృతిచెందిందని తెలిపారు. అబార్షన్ చేయించిన అనంతరం నీవు నాకు అక్కర లేదు, కులం తక్కువ అంటు మానసికంగా వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆమె తెలిపారు. భర్త రాకేష్ తనను కేసాయిపేటలో వదిలివెళ్లి, కనిపించకుండాపోయాడని ఆమె తెలిపారు. దీంతో తనకు న్యాయం చేసేవరకు భర్త ఇంటి ఎదుట నుంచి కదిలేది లేదని ఇంటి ముందు టెంట్ వేసుకుని ఆందోళనకు దిగింది.

రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

● ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



కాలువను పరిశీలిస్తున్న బోధన్ ఎమ్మెల్యే

నవీపేట,మార్చి21(ఆంధ్రజ్యోతి): యాసంగి పంటలకు సంబంధించి రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని లింగాపూర్ పంచాయతీ పరిధిలోని శాఖాపూర్ రెవెన్యూ శివారులో ఉన్న అలీసాగర్ డీ50/15కాలువను ఆయన పరిశీలించారు. కాలువల ద్వారా వస్తున్న సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నవీపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష జరిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్‌తో పాటు స్థానిక నాయకులతో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, బాలరాజు గౌడ్, మోస్రా సాయిరెడ్డి, బుచ్చన్న, విజయ్‌లున్నారు.

బోధన్‌రూరల్ : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందరి సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సాలూర మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ బిల్లు రిజర్వేషన్ చట్టబద్దత చేసిందన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ స ంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, తహసీల్దార్ శశిభూషణ్, సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీలశంకర్ పాల్గొన్నారు.

ఎడపల్లి : రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, ఎవ తహసీల్దార్ అనూష, పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, నాయకులు శంకర్ నాయుడు, రజితా యాదవ్, ఎల్లయ్య యాదవ్ ఉన్నారు.

రెంజల్ : అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జావీదోద్దీన్, సాయిరెడ్డి, సాయిబాబా గౌడ్ పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి

● బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో

బోధన్‌రూరల్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు తమ పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శుక్రవారం పన్నుల వసూళ్లలో భాగంగా ఆయన సిబ్బందితో పర్యటించారు. పన్నులు కట్టని వారికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిపన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్‌లైసెన్స్ పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమర్షియల్ పర్పస్‌లో ఉన్న దుకాణదారులందరూ తమ పన్నులను తప్పకుండా చెల్లించాలని పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కాలపరిమితి ముగిసిన సరుకులను వినియోగించవద్దు :కలెక్టర్

ఆర్మూర్‌రూరల్, మార్చి21(ఆంధ్రజ్యోతి): కాలపరిమితి ముగిసిన సరుకులను విని యోగించకూడదని మధ్యాహ్న భోజన నిర్వాహకులు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మం తు సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉర్దూమీడియం పాఠశాల, మహాత్మజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉర్దూమీడియం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అను గుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలతో పాటు కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీ లించారు. విద్యార్థుల విద్య విషయక సామర్థ్యాన్ని పరీక్షించారు. జ్యోతిబాపూలే పాఠ శాలలో వంట గది, డైనింగ్‌హాల్, స్టోరూంలు సందర్శించారు.

సీసీ రోడ్డు నిర్మించాలని బీజేపీ ధర్నా



కోటగిరిలో ఆర్‌ఐకి వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

కోటగిరి,మార్చి21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఆసుపత్రి వరకు 33ఫీట్ల రోడ్డుతో సీసీ రోడ్డును నిర్మించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ పాఠశాల నుంచి ఆసుపత్రికి వెళ్లే పాత రహదారిని ఓ వర్గం వారు కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. పాతరోడ్డు నిర్మాణానికి అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఉపాధిహామీ నిధుల కింద కోట్లాది రూపాయలు మంజూరవుతున్న దృష్ట్యా ఈ ప్రధాన రహదారిని సర్వేచేసి 33 ఫీట్ల మేర సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, సాయిప్రసాద్‌లున్నారు.

వర్ని ఎస్ఐగా మహేష్ బాధ్యతల స్వీకరణ

వర్ని,మార్చి21(ఆంధ్రజ్యోతి): వర్ని మండల ఎస్ఐగా ఉడుత మహేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జిల్లాలో 3వ టౌన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వర్ని వచ్చినట్లు పేర్కొన్నారు. వర్నిలో ఇన్‌చార్జి ఎస్ఐగా ఉన్న గోకల రమేష్ బదిలీపై నిజామాబాద్ వెళ్లారు.

మోర్తాడ్ వీడీసీ అధ్యక్షునిగా సుభాష్

మోర్తాడ్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా మోతె సుభాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం అన్ని కులసంఘాలు కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షునిగా మోతె సుభాష్, ఉపాధ్యక్షులు ఏజీవీ.చిన్నారెడ్డి, సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి పుప్పాల రాజేశ్వర్, చెక్‌పవర్ సభ్యులుగా గంగాధర్‌గౌడ్, సలహాదారులుగా లింబాద్రి, కార్యదర్శిగా గోను గోప్పుల మోహన్‌లు ఎన్నికయ్యారు. వీరు ఉగాది రోజున బాధ్యతలు చేపడతారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే తిరగనివ్వం'



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి

ఆర్మూర్‌టౌన్, మార్చి21 (ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిపై ఎంపీ అర్వింద్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇంకోసారి ఇలా ప్రవర్తిస్తే జిల్లాలో తిరగనివ్వమని టీపీసీసీ అధికార ప్రతినిధి ఏబీ.శ్రీనివాస్(చిన్నా) అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈనెల 25, 26తేదీల్లో ఏడాది పాటు నిర్వహించనున్న జై భీమ్, జైబాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, అగ్రనాయకత్వం అంత పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు దేగాం ప్రమోద్, షేక్‌పాషా, ప్రవీన్, ఎస్‌కె.బబ్లు, తలారి రాకేష్, రాటం అరుణ్, రాజ్‌కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

3.58 లక్షలు పలికిన జన్నేపల్లి వారాంతపు సంత

నవీపేట, మార్చి21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలో ప్రతి బుధవారం నిర్వహించే వారాంతపు సంతకు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేలంపాటలో 13 మంది డిపాజిట్‌దారులు పాల్గొనగా నవీపేటకు చెందిన మట్ట బాలాజీ 3.58లక్షల రూపాయలకు వేలంపాట పాడి సంతకు దక్కించుకున్నాడు. గత సంవత్సరం వారాంతపు సంత వేలం 3.17లక్షలు పలుకగా ఈ సంవత్సరం గ్రామ పంచాయతీకి 41వేల రూపాయల అదనపు ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులున్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ

కోటగిరి,మార్చి21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీవేద పాఠశాలలో పదోతగరతి విద్యార్థులకు శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్ ఉమాకాంత్ కులకర్ణి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల మేరకు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి హన్మంత్ రావు, ఉపాధ్యాయులు నిర్మల, పవన్, సాయినాథ్, భీంరావ్ పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలని వినతి



ఎంపీఓకు వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు

ఎడపల్లి, మార్చి21(ఆంధ్రజ్యోతి) : మండలంలోని 17 పంచాయతీలలో కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని మండల పంచాయతీ అధికారికి మన్మోహన్ శాస్త్రికి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు జంగం గంగాధర్ మాట్లాడుతూ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఈ నెల 25వ తేదీన చలో హైదరాబాదు కార్యక్రమం చేపడతామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో పంచాయతీ కార్మికులు పద్మ, కుంట సంతోష్, ప్రవీణ్, మల్లయ్య, లక్ష్మి, పోశెట్టి తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా సహకార సంఘ మహాజన సభ

ఎడపల్లి, మార్చి21(ఆంధ్రజ్యోతి) : సహకార సంఘం మండల మహాజన సభను శుక్రవారం అధ్యక్షులు పోలమల్కారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి రాజారాం సహకార సంఘం జమ ఖర్చులను సభలో చదివి వినిపించారు. అనంతరం అధ్యక్షులు మల్కారెడ్డి మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న సహకార సంఘాన్ని సభ్యుల సమకారంతో లాభాల బాట పట్టించామని, ఇందుకు సహకరించిన సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సమకారం సంఘం సభ్యులు బర్దిపూర్ ప్రవీణ్, సుమన్, అనీల్ రెడ్డి, సురేష్, రాములున్నారు.

సీసీ రోడ్డు పనులు పున:ప్రారంభం

మోస్రా, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆగిపోయిన సీసీ రోడ్డు పనులను పున:ప్రారంభం చేసేందుకు గ్రామస్థులు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, మండల తహసీల్దార్ మారుతి, ఎంపీడీవో శ్రీనివాస్, కాంట్రాక్టర్ బిల్లా రాజశేఖర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షులు బిల్లా పోతిరెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

'పోలీస్ ట్రైనింగ్ సెంటర్ పరిసరాలకు ఎవరు రావద్దు'

ఎడపల్లి, మార్చి21(ఆంధ్రజ్యోతి) : మండలంలోని జానకంపేట గ్రామ శివారులోగల కమిషనరేట్ పోలీస్‌ట్రైనింగ్ సెంటర్‌లో గల ఫైరింగ్ రేంజ్‌లో వార్షిక ఫైరింగ్ ఉన్నందున ఎవరూ రావద్దని ఎస్ఐ పేర్కొన్నారు. జానకంపేట, ఠాణాకలాన్ గ్రామాల శివారుల మధ్యలో ఉన్న పోలీస్ ట్రైనింగ్ పరిసరాలలోకి పశువుల కాపరులు, రైతులు శనివారం రావద్దని శుక్రవారం ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోధన్‌రూరల్,మార్చి21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామ సమీపం నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని, కేసు నమోదు చేశామన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవీపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో చిరంజీవి, జీవన్, సాయిలు, రాజమణి తదితరులున్నారు.

బోధన్‌రూరల్ : ఎమ్మార్పీఎస్ పోరాటాల ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య మాదిగ అన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుమల బాలరాజు, మేత్రి నాగయ్య, సాయిలు, గంగాధర్, బాలాజీ, ప్రసాద్‌లున్నారు.

వేల్పూర్ : మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బాణసంచాలు పేల్చుతూ స్వీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగం రాజేష్ మాదిగ, మం డల అధ్యక్షుడు శివరాజ్ మాదిగ, ప్రధానకార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎడపల్లి : పోచారంలోగల అంబేద్కర్ విగ్ర హం వద్ద కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.



టీయూలో మాట్లాడుతున్న ఉన్నత విద్యమండలి వైస్ ఛైర్మన్ పురుషోత్తం

తెలంగాణ అభివృద్ధి చెందింది.. కానీ ప్రజలు అభివృద్ధి కాలేదు

● ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొ.పురుషోత్తం

డిచ్‌పల్లి, మార్చి 21 ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందింది కానీ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి సాధించలేక పోయారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొ.పురుషోత్తం అన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి తెలంగాణ విశ్వ విద్యాలయంలో డిపార్టుమెంట్ ఆఫ్ అప్లైడ్ ఎకానమిక్స్ విభాగాధిపతి డా. ఏ పున్నయ్య అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2025-26 విశ్లేషన అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు ప్రొ.పురుషోత్తం హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, విద్యారంగంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని గతంలో ఏన్నాడు లేని విధంగా విద్యశాఖకు 23,108కోట్లు కేటాయించిందని ఇది గత ప్రభుత్వం కంటే 1816కోట్లు అధికమైందన్నారు. ఉన్నత విద్యరంగాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి రూ.500కోట్లు కేటాయించడంతో ఉన్నత విద్య రంగంలో పరిశోధన, వసతులు మెరుగు పడుతాయని పేర్కొన్నారు. విద్యరంగ అభివృద్ధికి 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అన్ని వసతులతో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నడుం భిగించిందన్నారు. వర్సిటీలను బలోపేతం చేయలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి వర్సిటీ ఆచార్యుల పదవి విరమన వయస్సు 65ఏళ్లకు పెంచాడన్నారు. ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళికలు మార్పులకు ఉన్నత విద్యా మండలి నడుంబిగించిందన్నారు. వచ్చే యేడాది నుంచి ప్రతి కోర్సుకు ఇంటర్న్‌షిప్ ప్రవేశ పెట్టానున్నమని తెలిపారు. త్వరలో వర్సిటీలో ఖాళీలలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అకాడమీక్ కన్సల్టెంట్‌ల సర్వీస్ క్రమబద్ధికరన కు ఉన్నత విద్యామండలి కృషి చేస్తుందన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యో గుల సమస్యల పరిష్కరం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తమన్నారు. అనంతరం వీసీ యాదగిరి రావు మాట్లాడుతూ.. 2025-26 సంవత్సరానికి గాను ఈ ప్రభుత్వం 3,04,965 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కేటాయింపులు విధ్వంసం నుంచి వికాసిత భారత్ లక్ష్యంగా రాష్ట్ర పురోగతి ఉందన్నారు. రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ.. సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ ఎక్స్‌పెండచర్ కంటే క్యాపిటల్ ఎక్స్‌పెండచర్ అధికంగా ఉన్నప్పుడే రాష్ట్రం పురోగదిశక అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఎస్‌బీఐ డీజీఎం బిజయ్ సాహు మాట్లాడుతూ.. ప్రతీఒక్కరు పొదుపు ప్రవృత్తిని పెంచుకోవాలని జీవిత బీమా, డిపాజిట్లు పెంచుకొని ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగం పెంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ మాట్లాడుతూ బడ్జెట్ కూర్పులో టీయూ విద్యార్థుల భాగస్వామ్యం ఉండేల విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సెమినార్‌లో ఛైర్మన్ డా.సంపత్, ప్రొ.రవీందర్‌రెడ్డి, డా.పాతనాగరాజు, డా.స్వప్న, డా.శ్రీనివాస్, డా.దత్తహరి, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్‌ను వీసీ, రిజిస్ట్రార్‌లు ఘనంగా సన్మానించారు.

టీయూకి నూతన అంబులెన్స్ వితరణ చేసిన ఎస్‌బీఐ బ్యాంకు



టీయూకి నూతన అంబులెన్స్‌ను వితరణ చేస్తున్న ఎస్‌బీఐ డీజీఎం, అధికారులు

డిచ్‌పల్లి, మార్చి 21 ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్శిటీకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) టీయూ శాఖ , కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి పథకంలో భాగంగా నూతన అంబులెన్స్‌ను డీజీఎం బిజయ్ సాహు ఆధ్వర్యంలో వర్సిటీ అధికారులకు వితరన చేశారు. ఈ సందర్భంగా వీసీ యాదగిరి రావు జెండా ఊపి అంబులెన్స్‌ను ప్రారంభించారు. వీసీ, రిజిస్ట్రార్‌లు ఎస్‌బీఐ అధికారులకు కృతజతలు తెలిపారు. ఈ అంబులెన్స్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యం అందుతుందని ఎస్‌బీఐ డీజీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వీసీ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరి, బ్రాంచ్ మేనేజర్ శివనారాయన సింగ్, ఆర్ఎం మహేశ్వర్ కోలాటే, ప్రిన్సిపాల్ ప్రవీణ్, డైరెక్టర్ పీఆర్వో పున్నయ్య, ఏఆర్ సాయాగౌడ్, భాస్కర్, పాల్గొన్నారు.

విద్యార్థులు సెల్‌ఫోన్ కు దూరంగా ఉండాలి

● ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ విద్యార్థులతో మాటా మంతీ

డిచ్‌పల్లి, మార్చి 21 ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా తల్లిదండ్రులకు ఆశయ సాధనకు కృషి చేయాలని ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొ.పురుషోత్తం విద్యార్థులతో మాటా మంతీ చేశారు. శుక్రవారం బడ్జెట్ సెమినార్ కు హాజరై ఆయన విద్యార్థులతో మాట్లాడారు. తాను 6వ తరగతి చదువుతున్న సమయంలో తన తండ్రి చెప్పులు కూడా కొనివ్వలేదని తానకు ఊహ తెలిసే వరకు ఎర్ర బస్సు చూడలేదని విద్యార్థులు తల్లిదండ్రులను చూసి గర్వపడాలన్నారు. డిజిటల్ ఫోన్‌ల ద్వారా ఆకర్షకు గురి కావద్దని తాను ఇప్పటికి కూడా ఆన్‌డ్రైడ్ మొబైల్ వాడటం లేదన్నారు. విద్యార్థులు విలువైన సమయం వృథ చేసుకోవద్దని వర్సిటీలో వీసీ, రిజిస్ట్రార్‌లు యాదగిరిలు కాదు వారిద్దరు దాద గిరులు అని చమత్కరించారు. త్వరలో అన్ని యూనివర్సిటీల్లో జాబ్ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటమన్నారు.



ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

పశు వైద్యశాలకు
వైద్యుడు కావలెను

● ఇందల్వాయిలో శిథిలావస్థకు చేరిన భవనాలు ● పట్టించుకోని అధికారులు



ఇందల్వాయి, సిర్నాపల్లిలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల

ఇందల్వాయి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నిర్వహిస్తున్న పశువైద్య శాలకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్‌ను ప్రభుత్వం నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. డాక్టర్ గంగాప్రసాద్ ప్రస్తుతం ఇన్ చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో మొ త్తం 23 గ్రామపంచాయతీలు ఉండగా ప్రస్తుతం కేవలం ఇందల్వాయి, సిర్నాపల్లి రెండు గ్రామాల్లో మాత్రమే పశువైద్య శాలలు ఉన్నాయి. ఈ రెండు పశువైద్య శాలలో ప్రస్తుతం జూనియర్ వెటర్నరి సిబ్బంది, ఒక అటెండర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో మండలం ఏర్పాటై 8 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పర్మినెంట్ వెటర్నరి డాక్టర్‌ను నియమించకపోవడం ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారు లు స్పందించి ఇందల్వాయి మండల కేంద్రంలో ని ర్వహిస్తున్న పశువైద్య శాలకు పర్మినెంట్ వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డాక్టర్‌ను, సిర్నాపల్లి, ఇందల్వాయి గ్రామాల్లో పశువైద్యశాలకు, నూతన భవన నిర్మాణాలను నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శిథిలావస్థలో భవనాలు

ఇందల్వాయి, సిర్నాపల్లి పశువైద్య శాలలు శిథిలావస్థకు చేరాయి. వర్షం పడితే చిత్తడి అవుతున్నాయి. ఎప్పుడు కూలుతుందోనని భయ పడుతూ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వెంటనే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

వర్షం పడితే చిత్తడే..

వర్షాకాలం వచ్చిందంటే చిరుజల్లులకే పశువైద్య శాల నీళ్లతో నిండిపోతుంది. పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, స్లాబ్‌పైన రంధ్రాలు పడటం, సరైన కిటికీలు లేకపోవడంతో క్రిమికీటకాలు, పాములు, తేళ్లు లోపలికి ప్రవేశిస్తున్నాయి. విధులు నిర్వహిస్తున్న సిబ్బంది లోపలికి వెళ్లాలంటేనే జంకుతున్నారు. రూము లోపల ఉన్న విలువైన మందులు చెడిపోతున్నాయి.

పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలి

● జితేందర్, ఇందల్వాయి గ్రామస్థుడు



ఇందల్వాయి పశువైద్య శాలకు పర్మినెంట్ వెటర్నరీ సర్జన్ డాక్టర్‌ను నియమించాలి. నూతనంగా మండలం ఏర్పడి 8 ఏళ్ల గడుస్తున్నా పట్టించుకునే వారే లేరు. అధికారులు స్పందించాలి.

నూతన భవనాన్ని నిర్మించాలి

● గొల్ల అశోక్, సిర్నాపల్లి గ్రామస్థుడు



సిర్నాపల్లిలో పశు వైద్యశాల రేపో మాపో కూలిపోయే దశలో ఉంది. విధులు నిర్వహించాలంటేనే సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలి.

భక్తిశ్రద్ధలతో శీతల్ ఉత్సవం



శీతల్‌ఉత్సవంలో భాగంగా పోచమ్మ దేవిని పూజిస్తున్న రాజస్థానీ మహిళలు

మద్నూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రాజస్థానీ సమాజ్ మహిళలు శుక్రవారం శీతల్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతీ ఏడాది హోలీ తర్వాత ఈ పండగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. తెల్లవారు జాము నుంచి మహిళలు తమ కుటుంబ సభ్యులతో వచ్చి గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం హోళి పండుగ తర్వాత వారం రోజులకు శీతల్ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ఈ రోజు చల్లటి పదార్థాలను తినడం జరుగుతుందని, ఇళ్లలో పొయ్యి వెలిగించారని రాజస్థానీ సమాజ్ సభ్యులు తెలిపారు. పోచమ్మ తల్లి తమ కుటుంబ సభ్యులను సుఖసంతోషాలతో ఉంచాలని గ్రామ దేవతను వేడుకున్నట్లు తెలియజేశారు.

పారిశుధ్య పనులు చేపట్టిన పంచాయతీ అధికారులు

● మూడు రోజుల్లోగా ట్రాక్టర్‌ను బాగు చేయించాలని డీఎల్‌పీవో ఆదేశం ● చెత్తను డంపింగ్ యార్డులోనే వేయాలి
● ఇష్టారాజ్యంగా చెత్తను వేయరాదు : డీఎల్‌పీవో ఆర్వీ సత్యనారాయణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



వాటర్ ట్యాంక్ వద్ద గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో



తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్లను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

నిజాంసాగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి కథనానికి జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారులు స్పందించారు. హుటాహుటిన నిజాంసాగర్ మండలం జక్కాపూర్ గ్రామంలో పారిశుధ్యం పనులు శుక్రవారం చేపట్టారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో కలెక్టర్ గారు మా గ్రామాన్ని చూడండి అని శీర్షికన వచ్చిన కథనానికి జిల్లా పంచాయతీ అధికారులు స్పందించారు. శుక్రవారం బాన్సువాడ డీఎల్‌పీఓ ఆర్ వి సత్యనారాయణ రెడ్డి మండల పంచాయతీ అధికారి అనిత గ్రామానికి సందర్శించారు. గ్రామంలో చెత్తతో నిండి ఉన్న ట్రాక్టర్‌ను ట్యాంక్ వద్ద నిండి ఉన్న చెత్తా చెదారాన్ని పరిశీలించారు. గ్రామస్తుల సమక్షంలో చెడిపోయిన ట్రాక్టర్ ట్రాక్టర్ విషయమై అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల్లోగా ట్రాక్టర్‌ను బాగు చేయించి గ్రామంలో చెత్త సేకరణ చేపట్టాలని ఆయన కార్యదర్శి హరీష్ గౌడ్‌ను ఆదేశించారు ట్రాక్టర్ బాగు అయ్యేవరకు వేరే ట్రాక్టర్తో చట్టం సేకరించి డంపింగ్ యార్డులో వేయించాలని ఆయన సూచించారు. గ్రామాలలో పారిశుద్ధం పనులకు ఆటంకం లేకుండా చూసే బాధ్యత కార్యదర్శిది అని ఆయన అన్నారు.



విగ్రహ మూర్తిని తీసుకెళ్తున్న దృశ్యం



హాజరైన దిల్‌రాజు, భక్తులు

భక్తి

రెండో రోజుకు చేరిన
ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

● పాల్గొన్న ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి, దిల్‌రాజు

మోపాల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు రెండో రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆచార్య గంగోత్రి రామానుజస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొదటగా అగ్ని ప్రతిష్ఠ ద్వారా తోరణం, పూజా కుంభ ప్రతిష్ఠ, మధ్యాహ్నిక పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం గుడ ధ్వజారోహణ దేవతా ఆహ్వానం జరిపి సంతనార్థులకు గరుడ ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆచార్య గంగోత్రి రా మాను జదాసు స్వామి మాట్లాడుతూ మనసా వాచ కర్మనా ఆ దేవదేవుని నమ్మితే కలియుగంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఉత్సవం అంటే లోకమంతా సంతోషించడం అని బ్రహ్మోత్సవం అంటే సాక్షాత్తు బ్రహ్మనే లోక కల్యాణం కోసం జరిపించే ఉత్సవం అన్నారు. గరుడు మనోవేగం కంటే వేగంగా ప్రయాణం చేయగలుగుతాడన్నారు.

శేష వాహనంపై ఊరేగిన శ్రీవారు..పల్లకీ మోసిన దిల్‌రాజు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం శ్రీవారిని శేషవాహనంపై ఊరేగించారు. శేష వాహనంపై ఊరేగడం అంటే సృష్టిలోని ప్రతీ ప్రాణి తన సంతానమో అని దేవ దేవుడు చూపెట్టడమే అని గంగోత్రి రామానుజదాసు స్వామి అన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, నర్సింహా రెడ్డి, విజయ సింహారెడ్డి, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భాస్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, శిఖామణి స్వామి, ఆచార్య స్వామి, రోహిత్ కుమారాచార్యులు, విజయ్‌స్వామి పాల్గొన్నారు.



శ్రీవారిని ఊరేగిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి పరిశీలన



గొల్లపల్లి శివారులో వంతెన నిర్మించాల్సిన ప్రదేశం

వంతెన లేక నాలుగు గ్రామాల ప్రజల ఇబ్బందులు



ధర్మారం వెళ్లే దారి

డిచ్‌పల్లి, మార్చి 21 ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడిచినా ఇంత వరకు ఆ నాలుగు గ్రామాలకు వంతెన నిర్మాణం లేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకా లం వచ్చిందంటే ఆ నాలుగు గ్రామాల ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. వంతెన లేకా పండించిన పంట గింజలు మార్కెట్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గొల్లపల్లి, ధర్మారం, అమృతపూర్, నడిపల్లి గ్రామాల ప్రజల కోసం వంతెన నిర్మాణం చేపట్టాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరుతున్నారు.



అమృతపూర్ వెళ్లే రోడ్డు

వంద పడకల ఆసుపత్రి ప్రారంభమెప్పుడో!?

● నత్తనడకన కొనసాగుతున్న పనులు

జర దేఖో!!

బీమ్‌గల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు బీమ్‌గల్ పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు నత్తనడగా కొనసాగుతున్నాయి. పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడంతో ప్రజలకన్నా ఆశలు అడియాశలుగానే మిగిలిపోతుంది. పాత తాలూక స్థాయి అయిన బీమ్‌గల్ మండలంతో పాటు పక్క మండలాల ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించే ధ్యేయంగా అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆసుపత్రిని నిర్మించేందుకు కంకణం కట్టుకొని రూ.35కోట్లు మంజూరు చేసింది. ఈ పనులకు అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంత్రి ప్రశాంత్‌రెడ్డి 2022 జూన్ 18న శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పనులు మందకోడిగా కొనసాగుతున్నాయి.

వృథాగా పడి ఉన్న వస్తువులు

నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగడంతో ఆసుపత్రి నిర్మాణానికి అవసరమయ్యే వస్తువులు వృథాగా పడి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. లక్షలు తెచ్చింది స్టీల్ వర్షానికి తడిసి ఎండకి ఎండి తుప్పు పట్టింది. అలాగే సిమెంట్ ఇటుకలు కూడా వృథాగా పగుళ్లతో దర్శన మిస్తున్నాయి.



నత్తనడకన కొనసాగుతున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం

పనులు వేగవంతం చేయాలి

ఏదైన ఆరోగ్య సమస్య తలెత్తకుండా నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి మండల ప్రజలకు ఉండేదని కానీ వంద పడకల ఆసుపత్రితో తమ బాధలు తిరినట్టేనని ప్రజలు అప్పుడు సంతోషం వ్యక్తం చేశారు. కాని పనులు మందకోడిగా సాగడంతో వీరి ఆశలపై నీళ్ల చల్లినట్టు అయ్యింది. కనక ఇప్పటికైనా పనులను వేగవంతం చేసి ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



వృథాగా పడి ఉన్న సిమెంట్ ఇటుకలు, తుప్పుపట్టిన స్టీల్

మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

భిక్కనూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎస్పీ చైతన్యారెడ్డి అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికంటే అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. భిక్కనూరు బాలుర పాఠశాల, పెద్ద మల్లారెడ్డి ఉన్నత పాఠశాలలను ఏఎస్పీ పరిశీలించారు. అనంతరం భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో విద్యుత్‌షాక్‌తో సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందిన నిర్మాణ పనుల్లో ఉన్న పల్లె దవాఖానాను పరిశీలించారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కార్మికుడి మృతికి గల కారణాలను ఎస్ఐ అంజనేయులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

బాన్సువాడ టౌన్: పదవ తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ కొన బాన్సువాడ పాఠశాల, జిల్లా పరిషత్ బోర్లం పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు మొత్తం 1105 విద్యార్థులకు గాను 1102 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ముగ్గురు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి నాగేశ్వరరావు తెలిపారు.

నిజాంసాగర్: మహ్మద్‌నగర్ పరీక్ష కేంద్రంలో 128 మంది బాల బాలికలకు గాను 128 మంది పరీక్షకు హాజరయ్యారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 150మంది విద్యార్థిని విద్యార్థులకు మంది పరీక్షకు హాజరయ్యారు. చెవు వినికిడి ఉన్న ఒకరు ఈ పరీక్ష కేంద్రంలో పరీక్షకు హాజరు కాలేకపోయారు. ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రంలో 190 మంది విద్యార్థులకు 189 మంది విద్యార్థులు హాజరయ్యారు. మహ్మద్‌నగర్ మండలాల్లో 468 మంది విద్యార్థినులకు గాను 466 మంది పరీక్ష హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను అధికారులు పరిశీలించారు.

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలో 16 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 346 మంది బాలురు, 338 మంది బాలికలు మొత్తానికి 684 మంది విద్యార్థులు ఉండగా 682 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు ఈ పరీక్షలు జరిగాయి. ఉమ్మడి మద్నూర్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాల, బాలుర గురుకుల పాఠశాల మూడు కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. మండలంలోని పెద్దఎక్లారా ఉన్నత పాఠశాల, బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు బిచ్కుంద కేంద్రంలో పరీక్షలు రాసినట్లు అధికారులు వెల్లడించారు.

సదాశివనగర్: పదో తరగతి తెలుగు పరీక్షకు 100 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి యోసఫ్ తెలిపారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో 231, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200, జిల్లాపరిషత్ అడ్లూర్ ఎల్లారెడ్డిలో 144, జిల్లా పరిషత్ కల్వరాల్‌లో 115 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు.

నాగిరెడ్డి పేట: మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌లో, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రెండు చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు పరీక్షా కేంద్రాల్లో 380 మంది విద్యార్థులకు గాను మొదటి రోజు తెలుగు పరీక్షకు మొత్తం 380 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రామారెడ్డి: మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 189 మంది, రెడ్డిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 167, ఉప్పల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 170 మంది విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసినట్లు ఎంఈవో నిట్టూరి ఆనంద్‌రావు తెలిపారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని డీఎస్పీ శ్రీనివాస్ పరిశీలించి పరీక్ష కేంద్రంలో భద్రత ఏర్పాట్లు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఆయనతో పాటు సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్‌లు ఉన్నారు. ఎల్లారెడ్డిలో మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 703 విద్యార్థులు గాను హాజరైనట్లు ఎల్లారెడ్డి ఎంఈవో వెంకటేశం తెలిపారు.

బాన్సువాడ: పట్టణంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బాన్సువాడ పట్టణంలో నాలుగు పరీక్ష కేంద్రాలు, బాన్సువాడ మండలం బోర్లం ప్రభుత్వ పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం మొత్తం ఐదు పరీక్ష కేంద్రాల్లో 1105 విద్యార్థుల గాను 1102 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు.



వివరాలు సేకరిస్తున్న ఏఎస్పీ చైతన్యారెడ్డి



నాగిరెడ్డిపేట ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్ల నిరసన

నాగిరెడ్డిపేట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని ఆశా వర్కర్లు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తక్కువ వేతనంతో పని చేస్తున్నామని, తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా ప్రభుత్వం తమ సమస్యల గురించి ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఆశ వర్కర్లు ఆరోపించారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం నిర్ణయించాల ని, సీనియారిటీ ప్రకారం ఏఎన్ఎంలుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

లింగంపేట: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద శుక్రవారం ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. సర్వేల పేరిట పని భారం పెంచడంతో మానసిక ప్రశాంతత కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించి తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు స్వరూప, కార్యకర్తలు పద్మ, సావిత్రి, రాజమణి, చంద్రకళ, వీరమణి, స్వప్న, సుజాతలతో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

బీర్కూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్లు బైఠాయించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పభుత్వం ఆశా వర్కర్ల జీతాలు రూ.18వేలకు పెంచాలని, మిగిలిన డిమాండ్లను నెరవేర్చాలన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభం

నిజాంసాగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంకిపల్లి గ్రామంలో రూ.10లక్షల విలువ చేసే సీసీ రోడ్డు నిర్మాణం పనులను శుక్ర వారం పిట్లం, నిజాంసాగర్ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ ప్రారంభించారు. మహ్మద్‌నగర్ మండలంలో రూ.కోటి 35 లక్షల విలువ చేసే సీసీ రోడ్ల పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్, గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా రూ.15లక్షల నిధులతో, రేపల్లెవాడ గ్రామంలో ఐదు లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, గురుప్రతాప్, కిరణ్‌తేజ, రామాగౌడ్, గంగారెడ్డి, సంజీవులు, కాశీరాం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

24న కాంగ్రెస్ జిల్లాస్థాయి సన్నాహక సమావేశం

కామారెడ్డి టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్‌లో ఈనెల 24న మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్‌షెట్కార్, వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, తెలంగాణ ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ ఎమ్మెల్యే సయ్యద్ యూసూఫ్‌అలీ, పీసీసీ అబ్జర్వర్ కత్తి వెంకటస్వామిలు హాజరవుతున్నారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందజేయాలి

మద్నూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందజేయాలని మద్నూర్ సింగిల్ విండో మహాజనసభలో తీర్మానం చేశారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో పరిధిలో శుక్రవారం 56వ మహాజనసభ జరిగింది. ఈ సమావేశం సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడాది పాటు సింగిల్ విండో పరిధిలో నిర్వహించిన లావాదేవీలను కార్యదర్శి బాబురావు రైతులకు చదివి వినిపించారు. అనంతరం రైతులు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా రైతులకు సబ్సిడీపై ఎరువులు విత్తనాలు అందజేయాలని కోరుతూ తీర్మానం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి అన్ని రకాల పంటలను కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఈనెల 31 లోగా రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను చెల్లించి సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కార్యదర్శి బాబురావు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం పాట వాయిదా

దోమకొండ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తైబజార్ వేలంపాటను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. వేలంపాటలో నలుగురు వ్యక్తులు ఒక్కొక్కరు రూ. 5వేల చొప్పున డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. జీపీ నిబంధనల ప్రకారం ఆదాయం రానందున వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి యాదగిరి తెలిపారు. తిరిగి వేలంపాట నిర్వహించే రోజును తెలియజేస్తామని ఈ నలుగురితో పాటు కొత్త వ్యక్తులు కూడా వేలంపాటలో పాల్గొనవచ్చని సూచించారు.

ఎల్లారెడ్డిలో తైబజార్ వేలం పాట

ఎల్లారెడ్డి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం తైబజార్ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో వార సంతను కోట వెంకట రమణ 7.55 లక్షలకు, డైలీ కూరగాయల సంతను 6.7 లక్షలకు వేలంపాటలో సొంతం చేసుకున్నట్లు ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ తెలిపారు. పశువుల సంతకు కనీస మద్దతు ధరను ఈ వేలాన్ని ఈనెల 26న తిరిగి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వాసంతి, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

25న బాన్సువాడలో తైబజార్ వేలం

బాన్సువాడ టౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 25న తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తెలిపారు. రోజువారి సంత, వారాంతపు సంత, పశువుల సంత కోసం వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలన్నారు.

ఆలయాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

దోమకొండ, మార్చి 21(ఆంధ్రజ్యోతి):పెద్దమ్మ దేవాలయం అభివృద్ధికి సభ్యులందరు సహకరించాలని గౌరవ అధ్యక్షుడు పున్న లక్ష్మణ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగరపు ఎల్లయ్య అన్నారు. శుక్రవారం ఆలయం ఆవరణలో నూతనంగా ఎన్నికైన పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రాబోవు అమ్మవారి కార్యక్రమాలు, ఫంక్షన్‌హాల్, ఇతర విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, ఉపాధ్యక్షుడు అబ్రబోయిన పురుషోత్తం, కార్యదర్శి అబ్రబోయిన రాజేందర్, క్యాషియర్ గంప సంతోష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ బట్టు రాజయ్య, శివరాం మందిర్ ఆలయ కమిటీ చైర్మన్ కొండ అంజయ్య, పెద్దమ్మ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు గాండ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

ఎల్లారెడ్డి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణి అడవి లింగాల, రుద్రారం, శివాపూర్ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గిర్దవార్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, నాయకులు ఈశ్వర్‌గౌడ్, మాగం శ్రీనివాస్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



రాజంపేటలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణ ఎన్నో ఏళ్ల కల

బిచ్కుంద, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం దండోరా మాదిగల ఎదురుచూపుల కల సహకారమైందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు దండోరా నాయకులు డప్పులు వాయిస్తు ర్యాలీగా వెళ్లి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింప చేయడంపై జుక్కల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా సంఘాల సభ్యులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుకారం, గంగారాం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మదిగల సంబరాలు

రాజంపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తు నిర్ణయం తీసుకోవడంతో శుక్రవారం మాదిగలు సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ ఈ నెల 20న శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, రాజనర్సు, గంగారాం, యాదయ్య, రాజకుమార్, నవీన్, ప్రవీణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్‌లో ఇఫ్తార్ విందు

నసురుల్లాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మసీదులో శుక్రవారం మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలకు ఉపవాస దీక్షలో భాగంగా ఇఫ్తాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్: మండల కేంద్రంలోని మసీద్ ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మియ్యాపురం శశి కాంత్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శశికాంత్ మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియచేసినట్లు ఆయన తెలిపారు. బీర్కూర్ మండల కేంద్రంలో కుల, మతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు సోదర భావంతో కలిసి మెలిసి మెలుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ పాటిల్, ఆరీఫ్, లడేగం గంగాధర్, మన్నన్, కొరిమె రఘు, ఆవారి ప్రవీణ్, పృథ్వి, అశోక్, అజార్, మేఘనాత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఎక్సైజ్ సీఐ యాదగిరి రెడ్డి

బాన్సువాడ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని బాన్సువాడ ఎక్సైజ్ యాదగిరి రెడ్డి సూచించారు. శుక్రవారం బాన్సువాడ ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాన్సువాడ ఎక్సైజ్ సీఐ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ చుట్టుపక్కల ఏరియాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు కానీ గంజాయి సేవించిన వారు ఉంటే మమ్మల్ని సంప్రదించాలన్నారు. వారికి రిహబిలేషన్ సెంటర్లలో కౌన్సెలింగ్ ఇప్పించే బాధ్యతను మేము తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకేఎస్ వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ యువతరం సరైన మార్గంలో నడిచినప్పుడే దేశ అభివృద్ధి ఖండాలు దాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుభాష్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు

నర్సింగరావుపల్లిలో చెత్త తొలగింపు

నిజాంసాగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు నర్సింగరావుపల్లి కూడలి వద్ద గ్రామానికి వెళ్లే రహదారిపై ఉన్న చెత్తా చెదారంతో పాటు మట్టిని శుక్రవారం తొలగించారు. గ్రామానికి వెళ్లే రహదారిపై మట్టి నిండుకపోయి రహదారి సిగ్నల్స్ కనబడకపోయాయి. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు రహదారిని శుభ్రం చేయించారు. దీంతో నర్సింగ్‌రావుపల్లి వెళ్లే రహదారిపై చెత్తాచెదారం మట్టి తొలగిపోయింది.

వీవోఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

నాగిరెడ్డిపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం తదితర అంశాలపైన మండల వీవోఏలకు శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపైన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మురళీకృష్ణ, ఏపీఎం జగదీష్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంత, స్థానిక పోలీసులు, ఐకేపీ సీసీలు, అకౌంటెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

ఎల్లారెడ్డి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి అందులో పెంచుకున్న మొక్కల వివరాలను పంచాయతీ కార్యదర్శి జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు ప్రతిరోజూ నీరు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు సూచనలు ఇచ్చారు. ఆయనతో పాటు ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రకాష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బ్యాంకు లావాదేవీలపై అవగాహన

బీర్కూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సంఘం అధ్యక్షురాలు వీవోఏలకు మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతుందో తెలియచేశారు. బ్యాంకు లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, ఏపీఎం గంగాధర్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌పై ఆర్‌టీఏ ప్రైవేట్ సిబ్బంది దాడి

భిక్కనూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఆర్‌టీఏ చెక్‌పాయింట్ వద్ద లారీ ఆపలేదన్న నెపంతో లారీని వెంబడించి డ్రైవర్‌పై దాడి చేసి గాయపరిచిన సంఘటన భిక్కనూరు మండలంలోని టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీని భిక్కనూరు మండలంలోని జంగంపల్లి శివారులో గల ఆర్‌టీఏ చెక్ పాయింట్ వద్ద ఆపకుండానే డ్రైవర్ ముందుకు పోనిచ్చాడు. దీంతో లారీ ఆపలేదన్న నెపంతో లారీని ఆర్‌టీఏ చెక్ పాయింట్ సిబ్బంది, ప్రైవేట్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని టోల్‌ప్లాజా వద్ద కంటైనర్ లారీని ఆపి డ్రైవర్‌ను తీవ్రంగా గాయపరిచారు. డ్రైవర్ కొట్టవద్దని ఎంత వేడుకున్నా వినకుండా దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. మిగతా వాహనదారులు సూచన మేరకు 100 కాల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌పై దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేసేందుకు పోలీసుస్టేషన్‌కు వెళ్లాడు. అనంతరం కంటైనర్‌ను చెక్ పాయింట్ సిబ్బంది చెక్ పాయింట్‌కు తరలించారు.

మద్యం తాగి ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేస్తాం

తాడ్వాయి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని బెల్టుషాపుల్లో మద్యం తాగి గ్రామస్థులకు ఇబ్బందులకు కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని మహిళా సంఘ భవనంలో డ్వాక్రా మహిళా సభ్యులతో సమావేశమై మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఇందులో మండల అధికారులు మహిళా సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు

మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మృతి

బీర్కూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్బాల్(50) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ సెల్‌నాయకులు ఎక్బాల్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

ఎక్బాల్ మృతదేహం వద్ద మాజీ ఎమ్మెల్యే నివాళ్లు

బీర్కూర్ మండలం దామరంచ గ్రామానికి చెందిన రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్బాల్ (50) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎక్బాల్ ఇంటికి చేరుకుని మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఎక్బాల్ మృతదేహం వద్ద సంతాపం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి

ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలి

సదాశివనగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటిస్తు వాహనాలు నడపాలని సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మార్కల్ జంక్షన్ వద్ద ఎస్ఐ రంజిత్ వాహనాల తనిఖీ చేపట్టారు.

ప్రమాదాల చౌరస్తా..

- నిత్యం ఏదో ఒక ప్రమాదం
- తీవ్ర గాయాలపాలవుతున్నవాహనదారులు
- శుక్రవారం ఓ బాలికకు ప్రమాదంలో తీవ్ర గాయాలు
- కామారెడ్డి 16వ వార్డులోని చౌరస్తాలో స్పీడ్‌బ్రేకర్లు వేయాలంటున్న ప్రజలు

కామారెడ్డి టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గల అశోక్‌నగర్ కాలనీలో సమస్యలతో సతమతం అవుతున్నామని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌కు వెళ్లేందుకు ఈ మార్గం దగ్గరగా ఉండడంతో అశోక్‌నగర్ కాలనీ రైల్వేగేటు నుంచి పంచాయతీరాజ్‌శాఖ కార్యాలయం వెనుకవైపు నుంచి వచ్చే వాహనాల రాకపోకలు పెద్ద ఎత్తునే ఉంటాయి. అయితే ఆ ప్రాంతంలో నాలుగు రోడ్లు ఒకే దగ్గర కలిసే చౌరస్తా ఉండడం ఎటువైపు నుంచి ఏ వాహనం వస్తుందో తెలియకపోవడంతో పాటు పలువురు వాహనదారులు స్పీడ్‌గా వస్తుండడంతో ఇతరులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ఉండడంతో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విన్నపాలు ఇస్తుంటే అవి బుట్టదాఖలు అవుతున్నాయే తప్ప సమస్యకు మాత్రం పరిష్కారం చూపడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. శుక్రవారం సైతం ఓ పాఠశాల బాలిక రోడ్డు దాటుతుండగా వాహనదారుడు వచ్చి ఢీకొనడంతో బాలిక కాలుకు తీవ్ర గాయమైందని స్థానికులు తెలిపారు. వెంటనే సదరు బాలికను ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు వారంలో నాలుగైదు అవుతున్నాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించిన స్పీడ్‌బ్రేకర్‌లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని విన్నవిస్తున్నారు.



బైక్ ఢీకొనడంతో గాయాలపాలైన పాఠశాల బాలిక

తాడ్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా రాజు

తాడ్వాయి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తాడ్వాయి గ్రామ వీడీసీ కమిటీ అధ్యక్షుడిగా మేకల రాజును రెండవ సారి ఎన్నికైనట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి, దమ్మన్నగారి రాములు, లాలమ్మల నరేష్, ప్రధాన కార్యదర్శిగా కీసరి రంజిత్ కుమార్, కార్యదర్శిగా దాస సత్యం, సలహాదారులుగా మెట్టు బాలరాజు, గాండ్ల సంజీవులు, గైని రాజయ్య, ముదాం యాదగిరి ఎన్నికైనట్లు తెలిపారు.

విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరిస్తాం

బిచ్కుంద, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాల సమస్యలపై ఫిర్యాదులు చేస్తే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చైర్మన్ నారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో సబ్ డివిజన్ జుక్కల్, మద్నూర్, మేనూరు, డోంగ్లి, బిచ్కుంద విద్యుత్ సమస్యల పరిష్కార ప్రజావేదిక సమావేశాన్ని విద్యుత్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఓవర్‌లోడ్ వ్యవసాయ వ్యాపార లూజ్ కనెక్షన్స్ లాంటి సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదు చేస్తే వాటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఫిర్యాదుల పరిష్కారం కాకపోతే వినియోగదారులు చైర్మన్ లేదా సభ్యుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌కు తమ సమస్యలను వినియోగదారులు ఫిర్యాదు చేస్తే ఎంతటి సమస్యకైనా తప్పకుండా పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్స్ మెంబర్ టెక్నీషియన్ రామకృష్ణ, కిషన్, విద్యుత్ అధికారులు గంగాధర్, ఏడీఈ సంజీవరావు, ఏఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తున్న అధికారులు



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి	
దర్శన్	ఫైర్
ప్రియా 70	పెళ్లికాని ప్రసాద్
ప్రియా 35	ఛావా

బాన్సువాడ	
మహేశ్వరి	కోర్ట్
వెంకటేశ్వర	షణ్ముఖ

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	110	150	180
వెన్‌కాబ్(కిలో)	130	160	190

